జగన్‌ను మళ్లీ సీఎం చేయడమే లక్ష్యం

● డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్


దద్దాల నారాయణ యాదవ్‌ను సన్మానిస్తున్న కేటీఆర్ విద్యాసంస్థల అధినేత కుందురు తిరుపతిరెడ్డి

కనిగిరి రూరల్: మనమంతా సమష్టిగా పనిచేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుందామని వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం కేటీఆర్ విద్యా సంస్థల అధినేత, మాజీ సర్పంచ్ కుందురు తిరుపతిరెడ్డి, పలువురు ప్రముఖులను కలిసి వారి మద్దతు కోరారు. ఈ సందర్భంగా నారాయణ యాదవ్ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నట్లు చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి, వేయించి తనను ఎమ్మెల్యేగా, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేయాలని దద్దాల కోరారు. పార్టీ శ్రేణులంతా సమష్టిగా కలిసి పనిచేద్దామని, వైఎస్సార్ సీపీ జెండాను కనిగిరి కోటపై మళ్లీ ఎగురేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రామన తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు యక్కంటి శ్రీనివాసులరెడ్డి, సర్పంచ్‌లు ముద్దా బాబు, ప్రకాష్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, దాసరి మురళి, మాజీ ఎంపీటీసీ వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, మూలె గోపాల్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు చింతం శ్రీనివాసుల యాదవ్, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు. అనంతరం వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్‌ను కేటీఆర్ విద్యా సంస్థల అధినేత కుందురు తిరుపతిరెడ్డి ఘనంగా సన్మానించారు. అలాగే దద్దాల నారాయణ, పార్టీ శ్రేణులు కలిసి కుందురు తిరుపతిరెడ్డిని సన్మానించారు.

ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి


చతుకుపాడులో మందులు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ జలజాక్షి


మెడికల్ కిట్లు అందజేస్తున్న డాక్టర్లు, నాయకులు


రామగోపాలపురంలో మాట్లాడుతున్న రామచంద్రరావు

వెలిగండ్ల: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ రామచంద్రరావు సూచించారు. మండలంలోని రామగోపాలపురం గ్రామ సచివాలయంలో శుక్రవారం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ రామచంద్రరావు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి పేదవానికి కార్పొరేట్ వైద్యం అందించాలనే ఉద్దేశంతో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారన్నారు. అన్ని రకాల వ్యాధులను గుర్తించేందుకు రక్త పరీక్షలు నిర్వహిస్తారన్నారు. వ్యాధులను గుర్తించి వ్యాధి నయం కావడానికి తగిన మందులను ఉచితంగా అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైద్యులు పి.నాగమౌనిక, విజయ్‌కుమార్, ఆస్పత్రి సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

పేదల చెంతకు కార్పొరేట్ వైద్యం

పామూరు: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష పథకంతో పేదలందరికీ కార్పొరేట్ వైద్యం అందుతోందని డాక్టర్ ఎ.రవళి ప్రియాంక, డాక్టర్ యం.ప్రవీణ అన్నారు. స్థానిక రెండో సచివాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్యం, విద్యా రంగాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కలను సాకారం చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు,. ఈ సందర్భంగా డాక్టర్ ఎ.రవళి ప్రియాంక, డాక్టర్ యం.ప్రవీణ, డాక్టర్ శ్రీహర్షలు 319 మందికి సాధారణ, దీర్ఘకాలిక వ్యాధులు, కంటి సంబంధిత సమస్యలకు పరీక్షలు నిర్వహించారు. అనంతరం పేషెంట్లకు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కంటికి సంబంధించి నలుగురికి ఆపరేషన్లు చేయించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో హెచ్ఈవోలు ఎస్.బ్రహ్మానందం, పెరుగు మురళి, ఎంఎల్‌హెచ్‌పీ జె.సురేష్, ఓ.ప్రేమమ్మ, ఎస్.మౌనిక, సునీత, వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ ఉన్నత వైద్యం

సింగరాయకొండ(మర్రిపూడి): జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికీ గ్రామాల్లోనే మెరుగైన వైద్య సేవలు లభిస్తున్నాయని వైస్ ఎంపీపీ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సింగరాయకొండ మండలంలోని బింగినపల్లి గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వైస్ ఎంపీపీ మాట్లాడుతూ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సర్పంచ్ జెట్టి విజయలక్ష్మి, డాక్టర్లు ధీరేంధర్, వంశీధర్, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

జరుగుమల్లి: పేదలకు సంపూర్ణ వైద్య సేవలను ఉచితంగా అందించేందుకు ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తోందని ఎంపీడీఓ కె.జలజాక్షి తెలిపారు. శుక్రవారం మండలంలోని చతుకుపాడు ఎంపీపీ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్య శిబిరం నిర్వహించారు. డీవైఎంహెచ్‌ఓఎం మాధవీలత మాట్లాడుతూ.. వైద్య రంగంలో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తెచ్చిందన్నారు. శిబిరంలో 320 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కామేపల్లి పీహెచ్‌సీ డాక్టర్ జి.రేష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

తప్పనిసరిగా నులిపురుగుల మాత్రలు మింగాలి


కొండపి జూనియర్ కాలేజీలో మాత్రలు మింగిస్తున్న మంత్రి సురేష్

నులిపురుగుల నిర్మూలనతో రక్తహీనతకు చెక్

కొండపి(మర్రిపూడి): ప్రతి విద్యార్థి రక్తహీనత నుంచి కాపాడుకోవటానికి నులిపురుగుల నివారణ మాత్రలైన ఆల్‌బెండజోల్ వేసుకోవాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ సూచించారు. కొండపి ప్రభుత్వ జూనియర్ కాలేజీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ నులిపురుగుల నివారణ వారోత్సవాల్లో మంత్రి సురేష్ పాల్గొన్నారు. విద్యార్థులతో ఆల్‌బెండజోల్ మాత్రలు మింగించారు. డాక్టర్ అనూష, పార్టీ మండల అధ్యక్షుడు అరికట్ల కోటిలింగం, సర్పంచ్ భువనగిరి సత్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మర్రిపూడి: మండలంలోని అంగన్‌వాడీలు, ప్రభుత్వ పాఠశాలల్లో 2,787 మంది చిన్నారులు, విద్యార్థులకు ఆల్‌బెండజోల్ అందించినట్లు డాక్టర్ సీహెచ్ వీరబాబు తెలిపారు. ఆయన వెంట సీహెచ్‌ఓ నాగేశ్వరరావు, సూపర్‌వైజర్ రమాదేవి సిబ్బంది ఉన్నారు.

పొన్నలూరు: ఆల్‌బెండజోల్ మాత్రలు మింగితే చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీఓ కల్పన పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం పలువురు విద్యార్థులతో ఆల్‌బెండజోల్ మాత్రలు మింగించారు. ఇప్పటి వరకు 5100 మంది చిన్నారులకు మాత్రలు అందించినట్లు తెలిపారు. పీహెచ్‌సీ డాక్టర్లు రవికిరణ్, కృష్ణచైతన్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

జరుగుమల్లి: మండలంలో 96.5 శాతం విద్యార్థులతో ఆల్‌బెండజోల్ మాత్రలు మింగించినట్లు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కావ్యశ్రీ పేర్కొన్నారు. జరుగుమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో శుక్రవారం ఆల్‌బెండజోల్ మాత్రలు మింగించారు. హెచ్‌ఎం ఎం.శ్రీనివాసరావు, సీహెచ్‌ఓ పి.వెంకటేశ్వరరావు, హెచ్‌వీ తిరుపతమ్మ, చంద్రశేఖర్, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

5,960 మంది విద్యార్థులకు మాత్రల పంపిణీ

సీఎస్ పురం (పామూరు): మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు ఎంఈవో జి.క్రిష్ణయ్య, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సందిరెడ్డి మురళి తెలిపారు. సీఎస్ పురంతో పాటు మండలంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులతో ఆల్‌బెండజోల్ మాత్రలు మింగించారు. కార్యక్రమంలో సీహెచ్‌వోలు యం.వెంగయ్య, ఆశా కార్యకర్తలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

5,701 మంది విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు

హనుమంతునిపాడు: మండలంలోని 14 సచివాలయాల పరిధిలో గల ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 5,701 మంది బాలబాలికలతో శుక్రవారం నులిపురుగుల మాత్రలు మింగించారు. శుక్రవారం జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సందీప్, ఎంఈఓ ఎస్.రమణయ్య మాట్లాడుతూ శుక్రవారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులతో డీవార్మింగ్ మాత్రలు మింగిస్తున్నట్లు తెలిపారు. బాలబాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత, వివిధ అంటు వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ చైర్మన్ జీవీ సురేష్ బాబు, కస్తూరిబా బాలికల పాఠశాల ఎస్‌ఓ ఇందిర, సుహాసిని, ఆయా పాఠశాలల్లో హెచ్‌ఎంలు పాల్గొన్నారు.


హెచ్‌ఎం పాడు జెడ్పీ హైస్కూల్లో డీ వార్మింగ్ మాత్రలు మింగిస్తున్న ఎంఈఓ, కాంప్లెక్స్ చైర్మన్


వెలిగండ్ల: గన్నవరంలో నులిపురుగుల నివారణ మందులు వేస్తున్న ఏఎన్‌ఎం సుభాషిణి


సీఎస్ పురంలో ఆల్‌బెండజోల్ మాత్రలు మింగిస్తున్న డాక్టర్

వెలిగండ్ల మండలంలో 3,784 మందికి...

వెలిగండ్ల: మండలంలోని వెలిగండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 98.4 శాతం మంది పిల్లలకు నులిపురుగుల నివారణ మందులు వేశారు. 53 పాఠశాలలు, 45 అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువుతున్న 3,784 మంది పిల్లలకు నులిపురుగుల నివారణ మందులు వేశారు.

నేడు పాకలలో పల్లె పల్లెకు సురేష్ అన్న సిద్ధం కార్యక్రమం

సింగరాయకొండ(మర్రిపూడి): సింగరాయకొండ మండలంలోని పాకలలో శనివారం పల్లె పల్లెకు సురేష్ అన్న సిద్ధం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొంటారని పేర్కొన్నారు. ఉదయం 7.30 గంటలకు వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం విష్ణు ఆలయంలో మంత్రి పూజలు నిర్వహిస్తారని తెలిపారు. 10.30 గంటలకు గ్రామ సచివాలయం-1 నూతన కార్యాలయం ప్రారంభిస్తారని, అనంతరం స్పందన కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారన్నారు. సాయంత్రం 4 గంటల నుంచి పోతయ్య గారిపట్టపుపాలెం, శాంతి నగర్, క్రాంతి నగర్, చెల్లెమ్మగారి పట్టపుపాలెం, పల్లెపాలెం,అరుంధతి నగర్, అంబేద్కర్ నగర్‌లో పర్యటించి ప్రజలతో మమేకం అవుతారని చెప్పారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

జగనన్న గోరు ముద్ద రుచిగా ఉండాలి

జరుగుమల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న గోరు ముద్ద రుచిగా ఉండాలని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఎంపీడీఓ కె. జలజాక్షి పేర్కొన్నారు. మండలంలోని చతుకుపాడు ఎంపీపీ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆమె తనిఖీ చేశారు. మెను అమలులో రాజీపడవద్దని స్పష్టం చేశారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

కనిగిరి రూరల్: మండలంలోని దిశవంచలో ఎన్నికల పోలింగ్ కేంద్రాలను శుక్రవారం ఎస్సై త్యాగరాజు పరిశీలించారు. స్థానికులతో మాట్లాడారు.

హనుమంతునిపాడు: మండలంలోని కోటతిప్పల, హనుమంతునిపాడు, పెద్దగొల్లపల్లి పాఠశాలల్లో పోలింగ్ బూతులను కనిగిరి సీఐ డి.వెంకటేశ్వరరావు, ఎస్సై కె.శివనాగరాజు శుక్రవారం పరిశీలించారు.

సీఎస్ పురం (పామూరు): మండలంలోని పలు పోలింగ్ బూత్‌లను సీఐ యం.రామానాయక్ శుక్రవారం రాత్రి పరిశీలించారు. కంభంపాడు, పెదరాజుపాలెం, ఆర్‌కే పల్లి, చింతపూడి, కే అగ్రహారం, పెదగోగులపల్లి పోలింగ్‌బూత్‌లలో వసతులపై స్థానికులతో చర్చించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

జరుగుమల్లి: మండలంలోని నర్సింగోలు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ ఏఈ హర్దీష్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ నిలిచిపోతుందని, వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

మండల అభివృద్ధికి సహకరించాలి


మంత్రి నాగార్జునతో ఎంపీపీ, మండల నాయకులు

పీసీ పల్లి: పీసీ పల్లి మండల అభివృద్ధికి సహకరించాలని ఎంపీపీ అత్యాల జపన్య శుక్రవారం జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగు నాగార్జునను కలిసి విజ్ఞప్తి చేశారు. ఒంగోలులో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నాగార్జునను వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి, సర్పంచ్ రాజశేఖర్‌తో ఎంపీపీ కలిశారు. తాగునీటి సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు.

పీసీ పల్లి నూతన ఎస్సైగా రమేష్‌బాబు

పీసీ పల్లి: పీసీ పల్లి నూతన ఎస్సైగా టి.రమేష్ బాబు నియమితులయ్యారు. ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న కోటయ్య పొదిలి బదిలీ అయ్యారు. రమేష్‌బాబు శుక్రవారం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు.

వల్లూరమ్మ ఆలయంలో గోపూజ మహోత్సవం


గోపూజ నిర్వహిస్తున్న పండితులు

టంగుటూరు: వల్లూరమ్మ ధర్మప్రచార వారోత్సవాల సందర్భంగా నాలుగో రోజు శుక్రవారం వల్లూరమ్మ దేవస్థానంలో, సోమేశ్వర స్వామి దేవస్థానంలో గోపూజ నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ధర్మప్రచార రథోత్సవం వైభవంగా సాగింది. ఈఓ రమేష్, ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ కాలే శ్రీనివాసులు పాల్గొన్నారు.

100 రోజులు పని చేసుకోవాలి

టంగుటూరు: ఉపాధి హామీ పథకం కూలీలు 100 రోజుల పని పూర్తి చేసుకోవాలని ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. మండలంలోని కాకుటూరివారిపాలెం గ్రామంలో ఉపాధి హామీ సిబ్బందితో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్చి 31వ తేదీలోగా ప్రతి ఒక్కరూ 100 రోజులు పూర్తి చేసుకోవాలని, కూలి రూ.272 పడుతోందని వివరించారు.

వెట్టి చాకిరి చేయిస్తే కఠిన చర్యలు



ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ గఫార్, లేబర్ ఆఫీసర్

కనిగిరి రూరల్: వివిధ రకాల పనుల్లో మనుషులతో వెట్టి చాకిరి చేయిస్తే కఠిన చర్యలు ఉంటాయని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. బాండెడ్ లేబర్ నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా, మండల న్యాయ సేవాధికార సంస్థలు, గుడ్‌హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు, ర్యాలీ నిర్వహించగా, అబ్దుల్ గఫార్ పాల్గొని మాట్లాడారు. అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కే సుబ్బరాయుడు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణతో ఆరోగ్యం...

నులి పురుగుల నివారణతోనే చిన్నారులకు ఆరోగ్యం సాధ్యమని కనిగిరి మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా స్థానిక కాశిరెడ్డి కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులకు నులిపురుగుల నివారణ మందులు మింగించారు.

ఈ క్రాప్ నమోదు తప్పనిసరి

హనుమంతునిపాడు: రైతులు సాగు చేసిన పంటలకు ఇ క్రాప్ నమోదు తప్పనిసరిగా చేయాలని ఏఓ కె.వి.రమణ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని చైర్మన్ జి.వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు సాగుచేసిన అన్నిరకాల పంటలను 98 శాతం ఇ క్రాప్ నమోదు చేశామన్నారు. ఇంకా చేయాల్సిన పంటల ఇ క్రాప్ నమోదును త్వరగా పూర్తి చేయాలని వీఏఏలకు సూచించారు. పీఎం కిసాన్‌కు కొత్తగా దరఖాస్తు చేసే రైతులు ఈ కేవైసీ నమోదు చేసుకోవాలన్నారు. రైతులకు తెలియజేసి ఈకేవైసీ చేయించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఓ గోపీకృష్ణ, సభ్యులు పి.శ్రీనివాసులరెడ్డి, ఎం.తిరుపతయ్య, వీఏఏలు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు వరం లాంటివి కేజీబీవీలు

సీఎస్ పురం (పామూరు): కేజీబీవీలు పేద విద్యార్థులకు వరం లాంటివని, విద్యార్థులు లక్ష్యసాధన దిశగా చదివి రానున్న 10వ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధించాలని ఎంఈవో జే.ప్రసాదరావు సూచించారు. స్థానిక కేజీబీవీ పాఠశాల, కళాశాల వార్షికోత్సవం, 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థుల వీడ్కోల కార్యక్రమాన్ని విద్యాలయం ఎస్‌వో షేక్.రేష్మ అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈవో జే.ప్రసాదరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇష్టంతో కష్టపడి చదవాలని, తద్వారా భవిష్యత్ బాగుంటుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో మాలకొండయ్య, ప్రకాష్, రామక్రిష్ణ, ఖాదర్‌బాషా, జరీనా, నళిని, లక్ష్మీనర్సమ్మ, టి.బాబు, సీఆర్‌పీ వి.సతీష్, బ్యూల, అధ్యాపకులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కనిగిరిలో నేడు వైఎస్సార్ ఆసరా కార్యక్రమం

కనిగిరి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్సార్ ఆసరా 4వ విడత కార్యక్రమాన్ని కనిగిరి మున్సిపాలిటీ, రూరల్ మండలానికి సంబంధించి శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించనున్నట్లు పార్టీ కార్యాలయ ప్రతినిధి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, జెడ్పీటీసీ, ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, పార్టీ అధ్యక్షులు, జేసీఎస్ కన్వీనర్లు, గృహ సారథులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని కోరారు.

ప్రసన్న కాల భైరవ స్వామికి ప్రత్యేక పూజలు

జరుగుమల్లి: మండల పరిధిలోని కె.బిట్రగుంటలో ప్రసన్న కాల భైరవస్వామి దేవాలయంలో శుక్రవారం అమావాస్య సందర్భంగా అభిషేకం, కూష్మాండ దీపారాధన చేశారు. అర్చకుడు శ్రీనివాసులు ఆలయ ప్రాంగణంలో భైరవ హోమం, గణపతి హోమం, లక్ష్మీ హోమం నిర్వహించారు. ఉభయదాతలు కనుమూరి వెంకట నరసరాజు, రాధిక దంపతులు అన్నదానం చేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ ఇన్‌చార్జి బొందల ఆంజనేయులు ఏర్పాట్లు చేశారు.

రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

● విద్యార్థులతో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న చైర్మన్ గఫార్, డీఎం శ్రీమన్నారాయణ

కనిగిరి రూరల్: రోడ్డు భద్రతపై విద్యార్థులు, ప్రజలు అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ సూచించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై ప్రజా రవాణా శాఖ, ఏపీ రోడ్డు రవాణా సంస్థల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ దేశంలో ప్రతి నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం జరుగుతుందన్నారు. కేవలం అతివేగం, అజాగ్రత్త, నిర్లక్ష్యంగా వాహనాలను నడపడం వలనే రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నట్లు చెప్పారు. ఆర్టీసీ డీఎం శ్రీమన్నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు రోడ్డు భద్రత పాటించాలని సూచించారు. రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్, నిబంధనలు తదితర అంశాల గురించి వివరించారు. అనంతరం వివిధ పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు. తొలుత విద్యార్థులచే రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పెరియా నయగ, కౌన్సిలర్ దేవరాజ్, సిస్టర్ ఎలిజిబెత్ రాణి, రాఖిని, డిపో అసిస్టెంట్ మేనేజర్, ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత విద్యతో ఉజ్వల భవిష్యత్తు

పామూరు: ఉన్నత విద్యతో ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని ఎస్సై యం.సైదుబాబు, ఓమీగా, వివేకా విద్యాసంస్థల కరస్పాండెంట్, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక అనిల్‌గార్డెన్స్ ఫంక్షన్ హాలులో శుక్రవారం ఓమీగా జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ సీనియర్ విద్యార్థులకు ప్రథమ సంవత్సర విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ టి.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా, ఎస్సై సైదుబాబు, పార్టీ నాయకుడు రామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించగా, వీడ్కోలు కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

ఆక్షన్ క్లస్టర్స్‌కు లాటరీ

టంగుటూరు: స్థానిక పొగాకు బోర్డు వేలం కేంద్రంలో 2024 సంవత్సరానికి సంబంధించి శుక్రవారం రైతుల సమక్షంలో ఆక్షన్ క్లస్టర్స్ లాటరీ నిర్వహించినట్లు వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు. వేలం కేంద్రం పరిధిని 12 క్లస్టర్లుగా విభజించి లాటరీ తీయగా మొదటి క్లస్టర్‌లో చింతలపాలెం, దావగూడూరు, రెండో క్లస్టర్‌లో కాకుటూరివారిపాలెం, తూర్పునాయుడుపాలెం, మూడో క్లస్టర్‌లో సాదువారిపాలెం, టంగుటూరు, వావిలేటిపాడు, జరుగుమల్లి, నాలుగో క్లస్టర్‌లో ఎం. నిడమానూరు, ఐదో క్లస్టర్‌లో చిరుకూరపాడు, పంగులూరివారిపాలెం, ఆరో క్లస్టర్‌లో కమ్మవారిపాలెం, కట్టుబడిపాలెం, ఏడో క్లస్టర్‌లో గొర్లమిట్ట, మల్లవరప్పాడు, మట్టిపాడు, ఎనిమిదో క్లస్టర్‌లో ఆలకూరపాడు, అనంతవరం, జయవరం, తొమ్మిదో క్లస్టర్‌లో పొందూరు, పదో క్లస్టర్‌లో జమ్ములపాలెం, తుమాడు, 11లో కె.ఉప్పలపాడు, 12వ క్లస్టర్‌లో కారుమంచి వచ్చాయని తెలిపారు.